www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

గురువారం, 7 డిసెంబర్ 2023 పేజీలు : 10



## ప్రజాక్షేత్రంలో మరోసారి ఎమ్మెల్యేగా..

# మాజీ జర్నలిస్ట్ కూనంనేని



**ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ వ్యవస్థ ఎంతో పవిత్రమైంది.** నాయకులు పుట్టరు, వారు తయారు చేయబడతారు అనడానికి నిదర్శనం సీపీఐ తెలంగాణ స్టేట్ కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. రాజకీయ నాయకుడు అంటే సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే ప్రజా సేవకుడు అనే పదానికి సరిగ్గా ఫిట్ అయ్యే సేవకుడు కూనంనేని పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తూ, రాష్ట్ర రాజకీయాల్లో సైతం ఆయన తనదైన ముద్ర వేశారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర మొత్తానికి తలమానికంగా నిలిచే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నాటి నుంచి కూడా తెలంగాణ ప్రాంతంలో రాజకీయ ఉద్యమాలకు కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వామపక్ష భావజాలం కేంద్ర బిందువుగా నిలిచింది.

### ప్రశ్నించే ప్రజా గొంతుకై విశాలాంధ్ర పత్రికలో విలేఖరిగా కూనంనేని ప్రస్థానం

డిగ్రీ (బిఎ) చేసిన కూనంనేని సాంబశివరావు తన చదువు అనంతరం తన అక్షరమే ఆయుధంతో నిత్యం సమాజంలో ఉన్న మంచి చెడులను, సమస్యలను ఎత్తి చూపుతూ సమాజంలో తనవంతు పాత్రను పోషించేందుకు విశాలాంధ్ర పత్రికలో విలేఖరిగా , సబ్ ఎడిటర్ గా మూడు సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో కథనాలతో ఇటు ప్రజల అటు ప్రభుత్వ మన్ననలు పొందారు. ప్రజా పోరాటాల నిర్మాణంలో, ప్రజాందోళనలకు నాయకత్వం వహించడంలో అగ్రభాగాన నిలిచిన సీపీఐ పార్టీ సిద్ధాంతాలను ఒంటబట్టించుకున్న కూనంనేని సాంబశివరావు సీపీఐ కొత్తగూడెం టౌన్ కార్యదర్శిగా ,కొత్తగూడెం డివిజన్ కార్యదర్శిగా 1986 వరకు పని చేసి కొత్తగూడెం ప్రజల మదిలో నిలిచారు. అనంతరం 1987 నుండి 1992 వరకు కొత్తగూడెం ఎంపిపిగా పనిచేసి ఆయన అప్పటి సుజాతనగర్ అసెంబ్లీ స్తానం నుంచి 1999 మరియు 2004లో ఎమ్మెల్యే గ పోటీచేసిన కూనంనేని స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. గెలుపు ఓటములు సహజం అనే సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మిన కూనంనేని ఎప్పుడు ఓడిపోయానని కుంగి పోలేదు ,ఎల్లప్పుడూ ప్రజాపక్షా న నిలబడి పోరాటాలు చేస్తునే ఉన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన రెట్టింపు ఉత్సహంతో ఎన్నికల్లో పోటీచేసిన కూనంనేని 2009లో జరిగిన ఎన్నికల్లో అప్పటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పై పోటీ చేసి గెలుపొందారు. ఆయన ఎమ్మెల్యే గా కొత్తగూడెం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసారు. కూనంనేని సాంబశివరావు ప్రజా పోరాటాల నిర్మాణంలో, ప్రజాందోళనలకు నాయకత్వం వహించడంలో అగ్రభాగాన నిలిచి 1.40 వేల ఎకరాల్లో నిక్షిప్తమై ఉన్న బయ్యారం ఉక్కు మన హక్కు అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం నింపి , బయ్యారం లో అక్రమంగా మైనింగ్ చేసి ఉక్కును అక్రమంగా తరలిస్తున్న వ్యవహారాన్ని అసెబ్లీలో లెవనెత్తి అడ్డుకోవడంలో ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఎంత ముఖ్యమో దాని ఆవశ్యకతను ప్రజల్లో వివరించేందుకు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 500 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి ఇటు సీపీఐ శ్రేణుల్లో అటు ప్రజల్లో ఉద్యమంవైపు నడిపించడంలో ప్రముఖ పాత్ర పోషించారు కూనంనేని .కొత్తగూడెం లో అనేక కార్మిక సంఘాలను నిర్మాణం చేసి .అనేక భూ పోరాటాల్లో పాల్గొని ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ,సాగు భూమిని పంపిణీ చేశారు.

- విశాలాంధ్ర పత్రికలో విలేఖరిగా , సబ్ ఎడిటర్ గా మూడేళ్ల సుదీర్ఘ ప్రయాణం
- కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలో 26,547 భారీ రికార్డు మెజార్టీ కూనంనేని సొంతం
- కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాలు తెలిసిన నాయకుడు సాంబశివరావు
- తెలంగాణ రాష్ట్ర సాధనలో 500 కిలోమీటర్లు పాదయాత్ర కూనంనేని రాజకీయ చరిత్ర కు మైలురాయి

### కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలో కూనంనేని సాధించిన 26,547ఓట్ల మెజార్టీ ఒక రికార్డు



కాంగ్రెస్ ,టిజెఎస్ మిత్రపక్షాల కూటమిలో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గ టికెట్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కు దక్కడంతో నియోజకవర్గ ఎన్నిక రసవత్తరంగా మారింది. కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా మరియు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం సీపీఐ అభ్యర్థి గా కూనంనేని మధ్య జరిగిన ట్రయాంగిల్ ఫైట్ లో కూనంనేని నేని సాంబశివరావు కొత్తగూడెం నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని 26,547ఓట్ల భారీ మెజార్టీ రికార్డును సొంతం చేసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 1,86,343 ఓట్లు పాలయ్యాయి. కాంగ్రెస్,టిజెఎస్ ,టిడిపి మిత్రపక్షాలు బలపరిచీన సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు 80,336 రాగ 26,547 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. కాగా ఆల్ ఇండియ ఫార్వార్డ్ బ్లాక్ పారీ అభ్యర్థి జలగం వెంకట్రావు ద్వితియ స్థానంలో నిలువుగా ,బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వనమా మూడో స్థానం లో నిలిచారు.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/అక్షరం/కొత్తగూడెం స్టాఫర్

# వర్షాలతో దెబ్బతిన్న పంటలను సర్వే చేసి ప్రతిపాదనలు పంపాలి



- ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్...


**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ :** వర్షాలు వల్ల దెబ్బతిన్న పంటలు సర్వే చేసి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వీ పి గౌతమ్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కూసుమంచి మండలంలో పర్యటించారు. కూసుమంచి గంగదేవి చెరువు పక్కన దెబ్బతిన్న వరి పొలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సర్వే చేసి పంట నష్ట నివేదికలు సమర్పించాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. పాలేరు గ్రామంలో ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంతమంది రైతుల నుండి ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది అడిగి తెలుసుకు న్నారు. వర్షం వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలనిఅన్నారు. జక్కేపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం తో నిర్వహిస్తున్న విత్త నాలు ఎరువులు పురుగు కలుపు మందుల విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ ప్రాంతంలో వ్యవసాయ పరిస్థితి ఏ ఏ పంటలు పండించేది అక్కడ రైతులని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మయంగ్ సింగ్ జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన ఎంపీడీవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ బిఆర్ఎస్‌లో అంతర్మథనం

- సతీష్ కుమార్ ఓటమికి కారణం..?
- ఓటింగ్ సరళి పై సమాచార సేకరణ
- జీర్ణించుకోలేకపోతున్న గులాబీ కేడర్

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 06 (అక్షరం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజవర్గంలో మార్పు దిశగా ఓటరు విలక్షణ తీర్పునిచ్చాడు. అహంకారం చెంప చెల్లుమనిపించేలా ఇచ్చిన తీర్పు రాజకీయ ఉద్దండులను విలవిల్లాడేలా చేసింది. భారత్ రాష్ట్ర సమితి వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గానికి చెందిన అనేక మంది నాయకులు తమంతటి వారు లేరన్న తీరు వల్లనే ప్రజలు ప్రతికూల ఫలితాలను ఇచ్చారని చెబుతున్నారు. ఎమ్మెల్యే తో అత్యంత సన్నిహితంగా ఉండే సొంత పార్టీ ప్రజాప్రతినిధుల విధానాలే పార్టీని కూకటి వేళ్లతో పెకిలించేలా ఓటర్ల తీర్పు ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గ ప్రజలు వారి సమస్యలపై ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో మాట్లాడాలంటే స్థానిక నాయకులు తల దూర్చడం కూడా ప్రజల్లో వారిపై ఆగ్రహానికి కారణం అయ్యింది. భూముల ఆక్రమణలు, పేదలకు చెందిన ఆస్తులను కబ్జా పెట్టడం వంటి వ్యవహారాలు కూడా పార్టీకి చెడ్డ పేరు తెచ్చాయి. స్థానిక నాయకులు ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులను వేధించడం వంటి అంశాలు కూడా ఫలితాల పై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు.స్థానిక నాయకుల తీరు వల్లే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పొన్నం ప్రభాకర్ కి పట్టం కట్టి, సతీష్ కుమార్ ని ఓడించినట్లు తెలుస్తోంది. నిత్యం భజన చేస్తూ చెవులు కొరికే అనుచరుల మాటలు విని, ప్రజల సమస్యలు గాలికి వదిలేసి, కేవలం శంకుస్థాపనలకే సతీష్ కుమార్ అధికారం పరిమితమైందని నియోజకవర్గ ప్రజల అభిప్రాయం. సతీష్ కుమార్ ఓటమికి, కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్నట్లు ఎన్నో కారణాలు ఉన్నాయి. రెండు సార్లు విజయాన్ని కట్టబెట్టిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సతీష్ కుమార్ ను కలవాలంటే మాత్రం తన ఇంటి వద్ద కానీ, ఆఫీసులో కానీ గంటలకు కొద్దిగా వేచి చూడాల్సిందే అంటున్నారు.గ్రామాల్లో ఆయన అనుచరులు, స్థానిక నాయకుల తీరు వల్లే ఆయనకు అపకీర్తిని మూటగట్టి ప్రజలకు పూర్తిగా దూరం చేశాయని చెప్పొచ్చు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితుల పై పోలీసులు చేసిన లాఠీచార్జ్, అక్రమ కేసులు రైతుల బతుకులను ఛిద్రం చేయడం, రైతులను, నిర్వాసితులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం వంటివి కారణాలుగా చెప్పొచ్చు. ఈ క్రమంలో మార్పుకే ప్రజలు ఓటు వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని పక్కనపెట్టి మార్పు కోసం అధికశాతం ప్రజలు ఓటు వేసి కాంగ్రెస్ విజయానికి దోహదపడ్డారు.





### స్థానిక నాయకుల మాటలు నమ్మి, ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన సతీష్ కుమార్

గడచిన అసెంబ్లీ ఎన్నికల తో పోల్చుకుంటే ఈ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజవర్గ ప్రజలు పూర్తిగా కాంగ్రెస్ వైపు చూశారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి గా పొన్నం ప్రభాకర్ నిత్యం ప్రజల్లోనే ఉంటూ కార్యకర్తలను, పార్టీని కాపాడుకుంటూ సేవలందించడం నేటి ఆయన విజయంలో ప్రధాన పాత్ర పోషించింది. హుస్నాబాద్ లో బీజేపీ ప్రభావం పెద్దగా లేకపోవడం, స్వతంత్ర అభ్యర్థులు ఇతర పార్టీలు అంతగా ప్రభావం చూపకపోవడం సతీష్ కుమార్ పేరు చెప్పుకుంటూ స్థానిక బి ఆర్ ఎస్ శ్రేణులు అణగదొక్కిన కార్యకర్తలంతా అసంతృప్తితో ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ లో చేరి పనిచేయడం కాంగ్రెస్ విజయానికి బాటలు వేసింది. కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఆరు గ్యారంటీలు ప్రజలను బాగా ప్రభావితం చేసింది. ప్రచారంలో సతీష్ కుమార్ తాను చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించకపోవడం, స్థానిక నాయకులు చెప్పిన మాటలే సతీష్ కుమార్ ను నట్టేట ముంచాయి. క్షేత్రస్థాయిలో బి.ఆర్.ఎస్ పార్టీకి వస్తున్న వ్యతిరేకతను సతీష్ కుమార్ పసిగట్టకపోవడం, తన కేడర్ ను పెంచుకుంటూ, కాపాడుకుంటూ వచ్చారే తప్ప, ప్రజల నమ్మకాన్ని కాపాడుకోలేకపోయారు.

# ఇంతితై సీఎంమై..!

- జర్నలిస్ట్ నుంచి ముఖ్యమంత్రి దాక...
- రేవంత్ రెడ్డి ప్రస్థానం గర్వించదగినది...
- పాలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 6 / అక్షరం న్యూస్ :** జర్నలిస్ట్ నుంచి ముఖ్యమంత్రి దాకా రేవంత్ రెడ్డి ఎదిగిన తీరు గర్వించదగినదని పాలేరు అసెంబ్లీ విజేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ మూడవ అసెంబ్లీకి రెండవ ముఖ్యమంత్రిగా, తెలంగాణ కాంగ్రెస్ తొలి ముఖ్యమంత్రిగా గురువారం ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్ట్ గా ప్రస్థానం ప్రారంభించి ఆ తరువాత అనుహ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పీటీసీగా రాజకీయాల్లోకి వచ్చి ప్రస్తుతం యావత్తు తెలంగాణ గర్వించే స్థాయికి ఎదిగిన తీరు అభినందనీయమని కొనియాడారు. ఆయన ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధి పథంలో పరుగులు పెట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఇంటి గోడ కూలి దంపతుల మృతి బాధాకరం

- తుంబూరు దయాకర్ రెడ్డి..
- చెరువు మాదారంలో మృతదేహాలకు దయాకర్ రెడ్డి నివాళి.
- దహన సంస్కారాలకు రూ.లక్ష అందజేత...





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 6/ అక్షరం న్యూస్ :** రెండు రోజులుగా కురిసిన వర్షాలతో నేలకొండపల్లి మండలం చెరువు మాదారంలో నూకతొట్టి పుల్లారావు లక్ష్మీల ఇల్లు దెబ్బతిని మంగళవారం రాత్రి మట్టి గోడ కూలి మీద పడడంతో ఇంట్లో నిద్రిస్తున్న దంపతులిద్దరూ దుర్మరణం చెందారు. విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం మృతదేహాలను సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిచౌంగ్ తుపానుతో పడుతున్న వానలకు మట్టిల్లు దెబ్బతిని ఇలా జరిగిందని నిరుపేదలు చనిపోయారని స్థానికులు వివరించారు. స్పందించిన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దుర్ఘటన బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబానికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అండగా ఉంటారని అభయమిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అభయమిచ్చారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు సర్పంచ్ సుజాత ఎంపీటీసీ పుష్పలత, స్థానికులు కృష్ణారెడ్డి రవి, చంద్రారెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాము మరికంటి రమేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:** ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం లో బుధవారం గోదావరిఖని లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ వర్ధంతి ని పూర్కరించుకొని మున్సిపల్ ఆఫీస్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం కు పూలమాలవేసి అనంతరం అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం కు సభ అధ్యక్షత ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ వహించాగా ముఖ్య అతిధులు గా వన్ టౌన్ సిఐ ప్రమోద్ రావు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సతీష్ విచ్చేసి పూలమాల వేసి మాట్లాడాంఈ కార్యక్రమం లో నాయకులు మంథని లింగయ్య, రామస్వామి,దుబాసి బొందయ్యా,బూడిద మహేందర్, కనుకుంట్ల సమయ్య,గొర్రె నర్సింగ రావు,అశోక్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన మేయర్



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్,కమిషనర్ సి.హెచ్ నాగేశ్వర్ పూల మాల వేసి నివాళు లర్పించారు. కార్పొరేటర్లు వెంకట రమణా రెడ్డి,శ్రీనివాస్,నగర పాలక సంస్థ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 6, అక్షరం న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి ని పురస్కరించుకొని అంబేద్కర్ సంఘం నేతలు పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నేతలు న్యాతరి ప్రభాకర్ న్యాతరి శ్రీనివాస్ మంథని రమేష్ రిటైర్డ్ ప్రొఫెసర్ రుద్రారపు కనకయ్య ఆర్నకొండ నరసయ్య సంకనపల్లి లక్ష్మణ్ హనుమంతు న్యాయవాది రుద్రారపు నరసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని తెలిపారు. అస్పృశ్యత అంటరానితనాన్ని నిర్మూలించి రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించి, భారతదేశంలో హక్కులను కల్పించి, అన్ని వర్గాలకు, కులాలకు, మతాలకు, అతీతంగా భారత రాజ్యాంగాన్ని నిర్మాణం చేసిన మహనీయునిగా నిలిచిపోయారన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ పాటు పడాలని, ఆయన భావాలను సిద్ధాంతాలను అనుసరించి ఆదర్శంగానిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు హకీమ్ కలీం తో పాటు సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాలి


- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురాబోయినా భాస్కర్
- ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 06 అక్షరం న్యూస్:** అసమానతలు లేని సమాజ నిర్మాణమే బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని,ఆ లక్ష్య సాధన కోసం అందరం ఐక్యంగా పోరాడుదామని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురాబోయినా భాస్కర్ అన్నారు.. బుధవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని మార్కెట్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం పునాదులపై జాతిని గాని నీతిని గాని నిర్మించలేమని కుల ఆధారిత సమాజాన్ని కూలదోసి అసమానతలు లేని సమాజాన్ని స్థాపించాలనే అంబేద్కర్ లక్ష్య సాధన కొరకు పోరాడ దామన్నారు.కొందరు ప్రజా నాయకులు అంబేద్కర్ మాకు స్ఫూర్తి అని చెబుతూనే అంబేద్కర్ రాజ్యాంగాన్ని కూలదోచే కుట్రలు పన్నుతున్నారన్నారు. స్వేచ్ఛ, సమానత్వం సామాజిక న్యాయం కొరకు పోరాడుదా మన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు దాసరి మల్లేష్, బుద్ధి ఉదయ్, పింగిలి సంపత్ రెడ్డి,శేషు, సరిన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెదిరిన క్యాడర్‌ను సమీకరించి సాధించిన గెలుపు

- ఎమ్మెల్యే విజయరమణా రావు పై ప్రశంసల వెల్లువ



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),డిసెంబరు 6,అక్షరం న్యూస్:** తెలంగాణలో ఎన్నికల ఘట్టం ముగిసి రేవంతుడి పట్టాభిషేకానికి ఈ రోజు ముహూర్తం కూడా ఖరారయ్యింది.పాలక, ప్రతిపక్షాల,అభినందన వెల్లువ తో సోషల్ మీడియా హోరెత్తింది. పది సంవత్సరాల తర్వాత కొత్త రాష్ట్ర మైన తెలంగాణ ను ప్రజలు కాంగ్రెస్ చేతికి ఇచ్చారు.అధికార మార్పిడి వెనుక సవాలక్ష ప్రశ్నలు, మరో సవాలక్ష జవాబులు ఉన్నాయి. బి.ఆర్.ఎస్. ఎందుకు ఒడి పోయిందనే ప్రశ్నకు జవాబు ప్రభుత్వానికి గర్వం బాగా వచ్చిందని,సామాన్య ప్రజలను పట్టించుకోవడం లేదని, దొరతనంగా పాలన సాగుతుందనే భావన ప్రజల్లో బలంగా నాటుకు పోయింది, ప్రభుత్వ నిర్ణయాలు, కొట్టొచ్చినట్లు కనబడుతున్న కె.సి.ఆర్.కె.టి.ఆర్.కవిత ల పెత్తందారీ తనం, వ్యవస్థల పట్ల వైఖరి,ఇష్టానుసారంగా నిర్ణయాధికారం,స్వయ నిర్ణయాధికారం లేని మంత్రి వర్గం లాంటి ప్రవర్తన తో ప్రజల్లో విసుగు తో పాటు కసి,కోపం పెరిగాయి. ప్రతి పక్షాలు కూడ ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం లో సఫలం అయ్యారు.జాతీయ స్థాయి నాయకులు కూడ కె.సి.ఆర్.దొరతనానికి సామాన్య ప్రజలకు మధ్య జరిగే ఎన్నికలు గా ప్రచారం చేశారు. వీటన్నిటికి తోడుగా తెలుగు రాష్టం లో మూడోసారి అధికారాన్నిఇంత వరకు ఎవరూ పొందలేక పోయారనేది కూడ ఒక కారణం. ఎన్.టి.ఆర్. చంద్ర బాబు నాయుడు లాంటి ఉద్దండులను కూడ ప్రజలు మూడో సారి తిరస్కరించి వేరే పార్టీ కు పట్టం కట్టారు.ఈ ఎన్నికలను సూక్ష్మంగా విశ్లేషిస్తే, గతం లో గెలిచిన ఎమ్మెల్యేల మెజారిటీ కు మూడొంతుల మేజారిటీ తో ఈ సారి ఓడించారు. గతం లో దాదాపు 9 వేల ఓట్ల తేడాతో ఓడిన పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి విజయరమణ రావు ఈ సారి యాభై వేల పై చిలుకు ఓట్ల తో గెలిచారు, ఇలాంటి తేడా రాష్టం అంతటా ఎక్కువగానే ఉంది. ఒక రకంగా ప్రజలు బి.ఆర్.ఎస్.ను ఓడించి తమ కసి తీర్చుకున్నట్లు గా కనబడుతుంది. పెద్దపల్లి నియోజకవర్గం లో బి.జె.పి, బి.ఎస్.పి. తో పాటు స్వతంత్ర అబ్యర్తులు కూడ అంతగా ప్రభావం చూప లేక పోయారు.కేవలం నామ మాత్రపు పోటీ లో ఉన్నట్లు గా కనిపించింది. ముఖ్యంగా పోటీ బి.ఆర్.ఎస్.కాంగ్రెస్ మద్య నే సాగింది, నియోజక వర్గం లో తనిఖీ ల తో పాటు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తీసుకున్న చర్యలు సఫలం అయ్యాయి. ఎన్నికల ఫలితాల తర్వాత,కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.గాన , బజాన తో చిందులేసి ఎమ్మెల్యే విజయరమణారావు పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. సుల్తానాబాద్ మండలం లో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు,మున్సిపల్ వైస్ పర్సన్ సమత కృష్ణ, మాజీ సర్పంచ్ అన్నయ్య గౌడ్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్,అబ్బయ్య గౌడ్,కుమార్ కిశోర్,కౌన్సిలర్లు వర ప్రదీప్,చింతల సునీత రాజు,నాయకులు వర ప్రసాద్,మినుపాల ప్రకాష్ రావు,చిలుక సతీష్,అమిర్ శెట్టి రాజలింగం. సమూహాలుగా పార్టీ ప్రచారాన్ని అంకిత భావం తో నిర్వహించారు. వరుస ఓటమితో గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గుతూ వచ్చింది, కరడు కట్టిన కాంగ్రెస్ నాయకులుగా ప్రాచుర్యం పొందిన కొందరు సీనియర్ నాయకులు స్వలాభం కోసం కాంగ్రెస్ ను వదిలి అధికార బి.ఆర్.ఎస్ లోకి వెళ్లారు.మరి కొందరు వేరే పార్టీల్లోకి వెళ్లారు. అన్నిటినీ తట్టుకుని చెదిరిన కాంగ్రెస్ క్యాడర్ ను సమీకరించి,వారిలో ఉత్సాహం నింపి, గెలుపు సొంతం చేసుకున్న ఎమ్మెల్యే విజయరమణారావు ను అభినందించాల్సిందే.

# న్యూఢిల్లీలోని సిపిఐ కేంద్ర కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 6/ అక్షరం న్యూస్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలోని సిపిఐ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మద్దెల దినేష్ అంబేద్కర్ చిత్ర పటానికి సిపిఐ కేంద్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా తో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామని ఆయన అన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కృషి వల్లనే నేడు బడుగు బలహీన వర్గాల కు చెందిన ప్రజలు అనేక సంక్షేమ పథకాలు పొందినప్పటికీని ఇంకా వారి అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి నాయకులు, సిపిఐ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు-యాజమాన్య తొత్తు సంఘాలకు బుద్ధి చెప్పండి

- ఏడవ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయుసి నే గెలిపించండి.
- ఆర్జీవన్ ఎస్ అండ్ పి.సి గేట్ మీటింగ్ లో ఏఐటియుసి నాయకులు.



**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ డిసెంబర్ 6/ అక్షరం న్యూస్:** సింగరేణి లో ఏడవ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సర్కార్, యాజమాన్యం కు తొత్తుగా ఉన్న సంఘాలకు బుద్ధి చెప్పాలని, ఏఐటీయూసీ ని గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్య దర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కే.స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు కోరారు . బుధవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఎస్ అండ్ పి సి లో జరిగిన గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కంపెనీ రక్షణ, ఆస్తుల పరిరక్షణ కై విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది కి అభినందనలు తెలియజేస్తూ, సమస్యల పరిష్కారానికి, ప్రమోషన్ లలో ఇంక్రిమెంట్ ల నష్టం జరుగకుండా ఏఐటీయూసీ కృషి చేస్తుందని వారన్నా రు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో కార్యాల యాలు, కార్యకర్తలు కలిగినటువంటి, కార్మికుల కోసం అంకిత భావంతో పని చేస్తున్న ఏఐటీయూసీ ని డిసెంబర్ 27న జరిగే ఎన్నికల్లో ఎన్నుకుంటేనే సంస్థ మనుగడ, హక్కుల సాధన సాధ్యమవుతుందని వారు ఉద్ఘాటించారు. చారిత్రాత్మకమైన సంఘం, త్యాగధనులు నిర్మించిన సంఘం ఏఐటీయూసీ యొక్క ' చుక్క ' (నక్షత్రం) గుర్తుకు ఓటేసి మెజారిటీ తో గెలిపించాలని ఎస్ అండ్ పి సి ఉద్యోగులకు వారు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్ కార్యదర్శి రెడ్డి వెంకట స్వామి, నాయకులు బోయిన స్వామి, కే.వేణుగోపాల్, ఎం.రాజశేఖర్, రెడ్డబోయిన లక్ష్మీపతి, రసూల్, కర్రె రవి, వి.తిరుపతి, పెరుమాండ్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలు





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 6, అక్షరం న్యూస్:** జిల్లా జోడో సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరుగుతున్న 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూడో ఛాంపియన్షిప్ పోటీలు బుధవారంతో ముగిసాయి.

సబ్ జూనియర్ జూడో ఛాంపియన్ గా వరంగల్ జిల్లా నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాల్లో మహబూబ్ నగర్, ఆదిలాబాద్ జిల్లాలు నిలువగా కరీంనగర్ జట్టు నాలుగో స్థానంలో నిలిచింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి హాజరై విజేతలకు ట్రోఫీలతో పాటు బంగారు, రజత, కాంస్య పతకాలను ప్రధానం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలం గాణలో జూడో క్రీడను విస్తరించేందుకు అకాడమీ లను నెల కొలిపెందుకు ప్రభుత్వాన్ని కోరనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబ రిచిన 18 మంది బాలబాలికలను కేరళలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసామన్నారు. ఈ కార్యక్రమంలో భారత జూడో సమాఖ్య కోశాధికారి కైలాసం యాదవ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎం రవీందర్, పెద్దపెల్లి జిల్లా జూడో సంఘం చైర్మన్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్, పెద్దపెల్లి జిల్లా పెటా సంగం కార్యదర్శి వేల్పుల సురేందర్ ల తో పాటు సాయిరి మహేందర్ అంతటి శంకరయ్య, దాసరి రమేష్, బిట్ర శ్రీనివాస్, ఎండి యూనిస్ పాషా, బైరగోని రవీందర్ గౌడ్ కుమార్ కిషోర్, బాలసాని రాజ్ కుమార్ గౌడ్, అంతర్జాతీయ కోకో క్రీడాకారుడు గేల్లు మధుకర్ యాదవ్, ఇక్బాల్, శివ, సత్యనారాయణ వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్ లు,మేనేజర్లు, క్రీడాకా రులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇక్కడ అటెండర్ టైపిస్టు....
## రికార్డ్స్ అసిస్టెంట్‌గా టైపిస్టు...

- పెద్దపల్లి మండల పరిషత్ ఆఫీస్ తీరే వేరు...



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 6 అక్షరం న్యూస్:** ఇక్కడ అటెండర్ గా విధులు నిర్వహించే వారు టైపిస్ట్ గా పని చేస్తారు. టైపిస్టుగా ఉద్యోగంలో చేరిన వారేమో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తారు. పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యోగుల వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గత కొంతకాలం కిందట సౌజన్య అటెండర్ గా విధుల్లో చేరారు. అలాగే వీఆర్వో వ్యవస్థ రద్దు చేసిన తర్వాత సురేందర్ అనే వీఆర్వో ను పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయం టైపిస్టుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే అటెండర్ విధులు నిర్వహించాల్సిన సౌజన్య టైపిస్టు గా పనిచేస్తుండగా, టైపిస్టుగా పనిచేయాల్సిన సురేందర్ రికార్డర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. మండల పరిషత్తు కార్యాలయంలో నలుగురు అటెండర్లు పనిచేస్తుండగా ఒకరు రాఘవపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు డిప్యూటేషన్ పై వెళ్లారు. ఉన్న ముగ్గురిలో ఒకరు టైపిస్టుగా పనిచేయడంతో ఇద్దరు అటెండర్ లపై పని భారం పడుతుంది. అలాగే ఒకరికి బదులు మరొకరు పనులు చేయడం వల్ల ఏదైనా తప్పు దొర్లితే దానికి బాధ్యత ఎవరు వహించాల్సి ఉంటుంది అనే ప్రశ్న తలెత్తుతుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పెనుకొండలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...



మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:–కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషివల్లే భారత రాజ్యాంగం నిర్మాణం జరిగిందని,ఆ రాజ్యాంగ ఫలాలు మనం అనుభవిస్తున్నామని తెలిపారు.నేటి యువత భారత రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాంగ హక్కులని అవగాహన పరుచుకొని గ్రామస్థాయి నుంచే రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో అభివృద్ధి గ్రామ యువత ముందుకు కదలాలని అందుకు భారత రాజ్యాంగాన్ని తోడుగా ఉంచుకోవాలని చెప్పారు. మహనీయుల ఆశయాలు అనుసరిస్తూ పక్కా ప్రణాళికతో గ్రామీణ ప్రాంత ప్రజల్లో గ్రామ అభివృద్ధి పై అవగాహన కల్పించాలని చెప్పారు.అంబేద్కర్ లాంటి మహనీయులు లేకపోతే సామాన్యులకు రాజకీయ సాంఘిక ఆర్థిక సామాజిక అంశాలపై అవగాహన ఉండకపోయేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ గ్రామంలోని చౌదరి మహేష్,చౌగాని ప్రవీణ్, కొండవతుల యాదగిరి,కొండ,శ్రావణ్,సలీం,బొక్కల వంశీ,రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబర్ 6 :** గుర్తు తెలియని వాహానం ఢీకొని ఓ వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని రూప ఆగ్రో ఇండస్ట్రీస్ సమీపంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రంలోని జోధన్ బిఘా ప్రాంతానికి చెందిన మితిలేష్ (32) గత రెండు నెలల క్రితం బ్రతుకు దెరువు కోరకు మండల కేంద్రంలోని రూపా ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చేరి హామాలిగా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో మిల్లులో పనిచేసి సాయంత్రం వరంగల్లు -హైదారాబాదు జాతీయ రహదారి పక్కన గల టి కొట్టులో టీ తాగాడానికి వెల్లి తిరిగి మిల్లుకు వస్తున్న క్రమంలో వరంగల్ నుండి హైదారాబాదు వైపు వెలుతున్న గుర్తు తెలియని వాహానం ఢీకొట్ట డంతో ఎగిరి పక్కనే ఉన్న కాలువలో పడి అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసు కున్న ఎస్సై రఘుపతి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని సీసీ ఫుటేజ్ ఆధారంగా వాహనాన్ని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్న మ య్యారు. శవాన్ని పోలీసులు పోస్టుమార్టం కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేటి తరానికి అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం...

**- సబ్ రిజిస్టార్ తస్లీమా మహ్మద్**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 6:** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం నీటి తరానికి స్ఫూర్తిదాయకమని సబ్ రిజిస్టార్ తస్లీమా మహ్మద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ తస్లీమా మహ్బామద్ అంద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక, స్వేచ్ఛ, సమానత్వంతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతి, దేశంలోని భవిష్యత్తు తారలకు మార్గం చూపిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు, అధునాతన వ్యవస్థలో అందరికీ సమానమైన విద్య,ఆర్థిక,రాజకీయ సామాజిక సమానత్వాన్ని అందించిన గొప్ప మహనీయుడని,మనం సమాజంలో ఇంత స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ఇదంతా అంబేద్కర్ మనకిచ్చిన గొప్పవరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రాజేష్,మధు,అనిత,మర్తమ్మ,రిజిస్ట్రేషన్ దారులు,తదితరులు పాల్గొన్నారు.

## యూనిట్ అధికారులతో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ సమీక్ష సమావేశం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ :** ఐటీడీఏ పరిధిలో అసంపూర్తిగా ఉన్న వివిధ రకాల పనులను త్వరతిగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను పి ఓ ఆదేశించారు. సబ్ సెంటర్ల పనులను త్వర తీ గతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పదవ తరగతిలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు గురుకులం పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని సంబంధిత అధికారులను పీవో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ఏడి అగ్రికల్చర్ ఉదయ భాస్కర్ డిఎంహెచ్వో శిరీష డి సి హెచ్ ఎస్ రవిబాబు ఉద్యానవన శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలి

**- దివ్యాంగుల ముగింపు వేడుకల్లో ఆర్ జి వన్ జి ఎం చింతల శ్రీనివాస్.**




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ పురస్కరించుకొని బుధవారం మనో చైతన్య వికలాంగుల వృతి శిక్షణ కేంద్రం లో ముగింపు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్బంగా దివ్యాంగులైన పిల్లలతో గడపటం ఎంతో ఆనందంగా ఉందని,ఇట్టి కార్యక్రమం నిర్వహించు కోవటం ద్వారాదివ్యాంగులైన పిల్లలలో ఉత్సాహాన్ని నింపడానికి,ప్రతిభ పాఠవాలు మెరుగు పర్చేందుకు ఎంత గానో ఉపయోగ పడు తుందని అన్నారు.వారితో ఆటలా పోటీలు, పాటల పోటీల ద్వారా వారిలో ఆత్మస్తైర్యం నింపినవాళ్ళం అవుతామని తెలిపారు.వారిని మన సమాజంలో ఒకరిగా వివిధ అంశాములలో మెలకువలు నేర్పి వారి లో దాగి ఉన్న గ్రహణ శక్తిని ప్రోత్సహించుటకు దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయబడినదని తెలిపారు.మానసిక వికలాంగుల అభ్యున్నతికి తమ వంతు సహాయసహకారంసింగరేణి సంస్థ అందిస్తుందని అన్నారు.ఈ సందర్బంగా జియం మనోచైతన్య పరిసరాలను,క్లాస్ రూం లను పరిశీలించారు.మనోచైతన్య లో మానసిక వికలాంగులు తయారు చేస్తున్న ఫైల్స్,నోట్ బుక్స్, కవర్స్,ఫోల్డర్ ఫైల్స్,స్వీట్ బాక్స్ లు,ల్యామినేటెడ్ కవర్స్ తయారి విదానాన్ని పరిశీలించారు,వారి ఎంతో నైపుణ్యంతో ఎంతో చక్కగా తయారు చేస్తున్నారని వారిని అభినందించారు.జిఎం చేతుల మీదుగా స్వీట్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మనోచైతన్య నిర్వాహకులు డి.కృష్ణ కుమార్,ఏజీఎం పర్సనల్ సి.హెచ్.లక్ష్మి నారాయణ,రిటైర్ ఎం.ఈ.ఓ రాజయ్య, నందయ్య,సెక్యూరిటి ఆఫీసర్ వీరారెడ్డి మనోచైతన్య విద్యార్థులు,శిక్షకులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాలను పునరుద్ధరించిన ఘతన కేసీఆర్‌దే

**-కేసీఆర్ తో సింగరేణి కార్మికుల జీవితాల్లో వెలుగులు**

**-ఎమ్మెల్సీ కవిత తో టీబీజీకేఎస్ నేతల భేటి**

**-ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 06 అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించామని, అదే స్ఫూర్తితో నాయకత్వ సారధ్యంలోనూ యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి ఎన్నికల నేపథ్యంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు బీ వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కింగర్ల మల్లయ్య బుధవారం నాడు హైదరాబాద్ లో కవిత ని కలిసి అనుసరించాల్సిన వ్యూహాలు, సన్నద్ధత గురించి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... సింగరేణి కార్మికులు, ఉద్యోగుల్లో 50 శాతం ఉన్నారు కాబట్టి తమ యూనియన్ లో యువ నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తామని, 66 శాతం వరకు నాయకత్వ బాధ్యతల్లో అవకాశాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.1998లో ఆగిపోయిన కారుణ్య నియామకాలను 2018లో కేసీఆర్ తిరిగి పునరుద్ధరించి వేలాది మందిని నియమించారని పేర్కొన్నారు. జాతీయ సంఘాల కారణంగా 1998 వరకు కారుణ్య నియామకాలకు గండి పడిందని అన్నారు. కోల్ ఇండియా సంస్థలో సైతం లేని విధంగా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని నొక్కిచెప్పారు. సంస్థను లాభాలబాట పట్టించడానికి, సంస్థ ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని, సింగరేణిని కష్టాల నుంచి కాపాడిన బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ ను ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ ను గెలిపించుకుంటేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని, కార్మికుల పక్షాన నిలబడే ఏకైక సంఘం టీబీజీకేఎస్ అని తేల్చిచెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ దాదాపు 20 వేల డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చి యువతకు ఉపాధి కల్పించారని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా సింగరేణి సంస్థ నికర లాభాల్లో కార్మికులకు భారీ మొత్తంలో వాటాలను పంచారని గుర్తు చేశారు. 1999-2000లో లాభాల్లో కార్మికులకు కేవలం 10 శాతం వాటా ఉండేదని, తెలంగాణ ఏర్పడినప్పుడు 18 శాతంగా ఉండేదని, దాన్ని కేసీఆర్ 32 శాతానికి పెంచారని వివరించారు. తద్వారా కార్మికుల కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలియజేశారు. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61కి పెంచామమని, గతంలో సమ్మె చేస్తే సంస్థ జీతం ఇచ్చేది కాదని, తెలంగాణ ఉద్యమ సమయంలో 35 రోజుల పాటు సాగిన సకల జనుల సమ్మెలో పాల్గొన్న వారికి రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ పూర్తి జీతం ఇచ్చారని ప్రస్తావించారు. కార్మికుల తల్లిదండ్రులకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించడం, క్వార్టర్స్ లో నివసించే వారు బేసిక్ లో 1 శాతం సంస్థకు చెల్లించాలన్న నిబంధనను కేసీఆర్ రద్దు చేశారని, డిపెండెంట్ ఉద్యోగం వద్దనుకుంటే ఆ కుటుంబానికి రూ. 25 లక్షలు చెల్లించాలన్న నిర్ణయం, కార్మికులు మెడికల్ అన్ ఫిట్ అయితే వేతన రక్షణ కల్పించడం, సొంత ఇల్లు నిర్మించుకునే వారికి రూ. 10 లక్షల వరకు సంస్థనే వడ్డీ భరించడం, ఐఐటీ, ఐఐఎం వంటి సంస్థల్లో చదువుకునే కార్మికుల పిల్లలకు ఫీజు రియంబర్స్ మెంట్ వంటి విప్లవాత్మకమైన కార్మిక సంక్షేమ నిర్ణయాలను కేసీఆర్ తీసుకున్నారని కవిత వివరించారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

**- బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష**



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 06 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్దపల్లి బస్టాండ్ వద్ద నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దాసరి ఉష విచ్చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు అనంతర%శీ% వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చివరి కల బహుజనులకు రాజ్యాధికారం తీసుకురావడమే చివరి కల అని అన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి ఓటు హక్కును వినియోగించుకొని ఒక నిరంకుశ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి మరొక ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఇలాంటి అవకాశం ఇచ్చింది బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు భారత రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగాన్ని అందించాలన్నారు మరొకసారి రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల బీఎస్పీ జెండా ఎగరవేసి రాష్ట్రంలో బీఎస్పీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందన్నారు బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ సాధించిన అమరవీరుల ఆశయాలను నిలబెట్టే దిశలో బహుజనులకు ఆర్థిక సామాజిక రాజకీయ అన్ని అంశాలలో న్యాయం చేయడం కొరకే ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు బొంకురీ దుర్గయ్య బీఎస్పీ జిల్లా మహిళ కన్వీనర్ పుర్రెళ్ళ స్వప్న గౌడ్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సతురి అనీల్ పట్టణ అధ్యక్షులు రమీళ్ల శారద పట్టణ ఉపాధ్యక్షులు మాచర్ల బబ్లూ పట్టణ మాజీ కౌన్సిలర్ మర్రిపల్లి సతీష్ బీసీ సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు సిరవెన స్వప్న బీఎస్పీ నాయకులు బొంకురి సాగర్ బొంకురి అన్వేష్ పల్లే ప్రశాంత్ ముదికొండ వెంకటేష్ సోహెల్ శ్రావణ్ బీఎస్పీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు ఎంపికైన గాయత్రి విద్యార్థులు

**- అభినందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -06 అక్షరం న్యూస్:** జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. నవంబర్ 3 వ తేదిన తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ లోని సిఇఆర్ క్లబ్ లో నిర్వహించిన 5 వ సీనియర్ మెన్ అండ్ ఉమెన్, 2 వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ 2023 లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కు చెందిన 8 వ తరగతి విద్యార్థినులు ఎ.మహాలక్ష్మి, ఎన్. హరిణి, ఎం. అస్మిత, ఎ. అక్షర, డి. స్ఫూర్తి లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి డిసెంబర్ నెల 15, 16, 17 వ తేదీలలో పంజాబ్ లోని ధూరి లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందిస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి పాఠశాలకు, జిల్లాకు గొప్ప పేరు తీసుకొని రావాలని కోరుతూ ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను, కృషి చేసిన పి.ఇ.టి. స్రవంతి, నవీన్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులకు కలెక్టర్ అభినందన

**- జాతీయ స్థాయి సేస్టో బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు**

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 06 అక్షరం న్యూస్:**



గత నెల 3వ తేదిన తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ లోని సిఇఆర్ క్లబ్ లో నిర్వహించిన 5 వ సీనియర్ మెన్ అండ్ ఉమెన్ అండ్ 2వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ 2023 లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 8వ తరగతి విద్యార్థినులు ఎ.మహాలక్ష్మి ఎన్.హరిణి ఎం.అస్మిత ఎ.అక్షర డి.స్ఫూర్తి లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ఈ నెల 15,16,17వ తేదీలలో పంజాబ్ లోని ధూరి లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి పాఠశాలకు మన జిల్లాకు గొప్ప పేరు తీసుకునిరావాలని కోరుతూ ప్రశంసా పత్రాలను అందజేశారు అనంతరం గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను కృషి చేసిన పిఇటి స్రవంతి నవీన్ లను అభినందించారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ పాల్గొన్నారు.

## తుఫాను వలన నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం ఇవ్వాలి : కారం పుల్లయ్య



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 6/ అక్షరం న్యూస్ :**

మిచౌంగ్ తుపాను వలన రైతులు పండించిన పంట తడిసిపోయి భారీగా నష్టం జరిగింది నష్టపరిహారం ఎకరాకు 50,000 రూపాయలు ఇవ్వాలి కేంద్ర నూతన రాష్ట్ర ప్రభుత్వాలకు కారం పుల్లయ్య డిమాండ్ .. భద్రాచలం సిపిఎం పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య మాట్లాడుతూ మిచౌంగ్ తుపాను ప్రభావంతో భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం నియోజకవర్గంలో వాజేడు వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం మండల రైతుల పరిస్థితిని ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు, వరద వలన ఎలాంటి నష్టం జరగకుండా అక్కడి అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన మాట్లాడుతూ ఈ తుఫాను వలన పత్తి సేన్లు వరి సెల్లు తడిసిపోయి భారీగా నష్టం జరిగిందని ఒక ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో నూతనంగా ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు, ఆయన పత్తి వరి సెల్లు తడిసిపోయి పంటలను ప్రభుత్వ అధికారులు పరిశీలించాలని ఆయన గుర్తు చేశారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు...



**బచ్చన్నపేట/ డిసెంబర్ 6/ అక్షరం న్యూస్:**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని అల్వాల రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పైసా రాజశేఖర్, జనగాం జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, ఎంపిటిసి అల్వాల రాధా ఎల్లయ్య లు మాట్లాడుతూ... అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. చీకట్లో ఉన్న బలహీన వర్గాల బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, తాను రాసిన రాజ్యాంగం మీద ప్రభుత్వాలు నడుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అలువాల జ్యోతి నరసింహారావు, పర్వతం నర్సింహులు, కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి గంధమల్ల ఇస్తారి, బి.ఎన్.ఆర్.కేస్ టౌన్ అధ్యక్షులు రాగిశెట్టి అబ్బాసాయిలు, బీసీ నాయకులు దేవరకొండ మల్లేష్, కర్రె శ్రీనివాస్, బాండ్లపల్లి అంజయ్య, అలవాల గాలయ్య, తమ్మడి రమేష్, పైసా ప్రసాద్, స్వామి, రాగిశెట్టి కిషన్, చెరుకురు శ్రీనివాస్, జార్జి, గంధమల్ల రమేష్, జెరిపోతుల భాస్కర్, కనకయ్య, అరుణ్, పెంటయ్య, గంధమల్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యలో ప్రతిభను సాధించిన డాక్టర్ హారిక



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్06/అక్షరం న్యూస్:** మండల పరిధిలో వైద్య విద్యలో ప్రతిభను సాధించిన డాక్టర్ హారిక. అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు యం రాజేశ్వర్ రెడ్డి,యం శారద దేవి ప్రథమ పుత్రిక డా హారిక యండి పెడియాట్రిక్ 2023 నీట్ సూపర్ స్పెషాలిటీలో అల్ ఇండియా 22వ ర్యాంకు సాధించి తెలంగాణకు కేటాయించిన ఓకే ఒక్క పిడియట్రిక్ న్యూరాలజి సీటును సాధించిన సందర్బంగా సామాజిక కార్యకర్త రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు డియండి తాహెర్ చేతుల మీదుగా డా వెంకటస్వామి,డా నవీన్ కుమార్,గోదాం అక్బర్,డబుల్ బాషా గారుల ఆధ్యర్యంలో తల్లిదండ్రులు సమక్షంలో సన్మానించడం జరిగింది. అనంతరం డా హారిక మాట్లాడుతూ మా తల్లిదండ్రుల ప్రోత్సాహం,మిత్రులు, శ్రేయోభిలాషులు మరియు మీలాంటి సామాజిక నాయకులు కూడ ఎప్పటికీ అప్పుడు నన్ను చదువుకునేలా ప్రోత్సహించారు అని చెప్పడం జరిగింది. కొసమెరుపు ఏమనగా వీరి ద్వితీయ పుత్రిక యం కీర్తన కూడా ప్రస్తుతం యంబిబియస్ తృతీయ సంవత్సరం పూర్తి చేసుకోబోతోంది అని వారి తల్లిదండ్రులు సంతోషంగా హర్షం వ్యక్తం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) డిసెంబర్ 6:** మండలంలోని అశ్వరావు పల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామాల బుచ్చయ్య కూతురు వివాహానికి హరిణ్యా - హరికృష్ణ వివాహానికి హాజరై నూతన వధూవరులను స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మారు జోడు రాంబాబు,లింగాల గణపురం జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, పోకల శివకుమార్, మల్కాపురం లక్ష్మయ్య, తోపాటు స్టేషన్ ఘనపురం నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం

**- డిఎంఅండ్ హెచ్ఓ ప్రమోద్ కుమార్**




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 06 అక్షరం న్యూస్:** గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ అన్నారు బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది ఈసంధర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 926 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని పెద్దపల్లి జిల్లాలో ఆడ పిల్లలను కనుటకు ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామని గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారికి అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష పది వేలు జరిమాన విధించబడుతుందని అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల ఐదు స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు సమావేశంలో పాల్గొన్న ఐఆర్ సిఎస్ జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్ మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టంపై పూర్తి అవగాహన కల్పించాలని కోరారు ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటిలో రెండు స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ లను రెన్యూవల్ కు సిఫారస్ చేశారు ఈ సమావేశంలో జిల్లా న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాకేష్ ప్రోగ్రామ్ అధికారి యంహెచ్ఎన్ డాక్టర్ ఆర్.రాజమౌళి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్ డిప్యూటి డెమో యస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కృషి

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు గజ్జెల రమేష్**

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 6 (అక్షరం న్యూస్):**



కాంగ్రెస్ విద్యార్థి విభాగంలో పనిచేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడ్డానని ఉమ్మడి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు గజ్జెల రమేష్ తెలిపారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలోనే కాంగ్రెస్ అనుబంధ సంఘాలలో అనేక విద్యార్థి సమస్యలపై పోరాటం చేసానని స్పష్టం చేశారు.2008 లో విద్యార్థి కాంగ్రెస్ కళాశాల అధ్యక్షులు, 2009 హుజురాబాద్ ఉపఎన్నికలలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో పాదయాత్ర, 2010లో తమిళనాడు, కేరళ, యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్, 2011లో మహారాష్ట్ర యూత్ కాంగ్రెస్ లాతూర్ లోకసభ ఇంచార్జ్, 2012లో ఎన్ఎస్ యుఐ శాతవాహన విశ్వవిద్యాలయం అధ్యక్ష పదవి, 2013లో హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షునిగా, 2014లో కొత్తకొండ దేవస్థానం పాలకవర్గ సభ్యునిగా పనిచేశానని తెలిపారు. 2021లో యువజన కాంగ్రెస్ సభ్యులు వేసిన ఓట్లతో జిల్లా యువజన కాంగ్రెస్ విభాగంలో ఉపాధ్యక్షులుగా గెలుపొందానని తెలిపారు.

ఇన్నేళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎక్కడ కూడా పార్టీ ప్రతిష్ట ఇబ్బంది కాకుండా క్రమ శిక్షణతో పనిచేసానని వివరించారు. విద్యార్థి, యువజన ఉద్యమంలో, గత అధికార పార్టీ నేతలు ఎన్ని కేసుకు, కుట్రలు చేసినా పార్టీ వీడలేదన్నారు. దళిత కుటుంబానికి చెందిన నాకు రాజకీయంగా ఎదిగేందుకు హుస్నాబాద్ నియోజకవర్గ పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారం అందించాలని కోరారు. జనవరి నెలలో జరిగే కొత్తకొండ జాతర ఛైర్మన్ పదవి లేదంటే గ్రంథాలయ ఛైర్మన్ పదవి కేటాయించాలని ఎమ్మెల్యే కు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 6 /అక్షరం న్యూస్ :** బహుజన సమాజ్ పార్టీఖమ్మం రూరల్ మండల ఇంచార్జ్ బచ్చల కూర బాల రాజు ఆధ్వర్యంలో పోలిశెట్టి గూడెం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగ ఫలాల మీదనే మనం ఆయన రాసినటువంటి భారత రాజ్యాంగంలో మనకిచ్చినటువంటి హక్కుల ద్వారానే ఈరోజు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వం భావ ప్రకటనకు అన్నిటికీ మించి ఓటు అనే ఆయుధాన్ని మనకు ఇవ్వడం ద్వారానే ఈరోజు మన ఇంటికి గాని ఢిల్లీలో గాని హైదరాబాదులో గాని ఖమ్మంలో గాని ఉన్న అగ్రవర్ణ నాయకులు అందరూ కూడా మన ఇంటికి వచ్చి దండం పెడుతున్నారని పేర్కొన్నారు.అంటే కేవలం ఓటు హక్కు ఉండడం వల్లనే ఆ ఓటు హక్కు ఇచ్చింది డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు ముఖ్యంగా చెప్పాలంటే స్త్రీలకి అంబేద్కర్ అన్ని రంగాలలో సమాన హక్కును కల్పించడం జరిగినదిఅని అన్నారు.

విద్యకి వైద్యం కు రాజ్యాధికారానికి కూడా సమాన హక్కు కల్పించడం జరిగినది అని తెలిపారు. స్త్రీలు కూడా రాజకీయాలు చేయొచ్చు చట్టసభల్లో మాట్లాడడానికి అవకాశం కల్పించింది భారత రాజ్యాంగం కాబట్టి అటువంటి మహానుభావుడు వర్ధంతి జరుపుకోవడం మనకు ఎంతో పుణ్యఫలం కాబట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఏకమై బాబాసాహెబ్ అంబేద్కర్ కన్న కలలను ఆయన ఆశయాలను సాధిద్దాం మని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో



గ్రామస్తులు పెద్దల శీను మామిడాల వెంకన్న భూక్య ఉపేందర్ లింగయ్య సురేష్ మల్లమ్మ శాంతమ్మ రంగమ్మ ఉప్పమ్మ వెంకటేష్ వార్డు మెంబర్ యాకూబ్ కోటే బాసు నరేష్ రమేషు బాలాజీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

# చెన్నూరు ఎమ్మెల్యేగా గడ్డం వివేక్ గెలుపుతో అందరిలో ప్రశాంతం

- కాంగ్రెస్ పాలనలో మంచి జరగాలని ఆకాంక్ష...

**మంచిర్యాల బ్యూరో,డిసెంబరు6,(అక్షరం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఆ నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకొని ప్రశాంతంగా కనిపిస్తున్నారు.ఆ క్రమంలో చూస్తే..ఎందుకంటే అధికార దాహంతో చెన్నూరు నియోజకవర్గంతొ పాటు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా బెదిరింపులు చేయడమే గాక తాను ఒక్కడే చెప్పినట్టు వినాలని ఒక నియంతల ప్రవర్తిస్తూ అందరిలో ప్రతిసారి టెన్షన్లకు గురిచేసిన మాజీ ఎంఎల్ఏ బాల్క సుమన్ చిత్తుగా ఓడిపోవడంతో ఆ నియోజకవర్గంలో ప్రశాంతమైన వాతావరణం ఒక్కసారిగా వచ్చినట్లు ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది.ఆ నేపథ్యంలో ప్రతి నోట ఇప్పటికీ కూడా వివేక్ ఎమ్మెల్యేగా గెలుపుపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు ఇతర పథకాలు విషయమై కూడా స్థానికులు మంచి అభిప్రాయాలతో చర్చలు సాగిస్తున్నారు.ఆ మార్పు కోసం ఓట్ల ద్వారా ఊహించిన విధంగానే గొప్ప విజయంతో తీర్పునిచ్చిన ప్రజల ఆశలను తప్పకుండా కాంగ్రెస్ మంచి పాలన ద్వారా అందరికీ మేలు జరుగుతుందని గతంలో జరిగిన ప్రజా వ్యతిరేక పాలన కంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ సారథ్యంలో



వంద శాతం అభివృద్ధి సాగుతుందని ప్రజలు ఎంతో విశ్వాసంతో కనిపిస్తున్నారు.అయితే అన్ని వర్గాల ప్రజలు ఓట్లు వేసి భారీ మెజార్టీతో చెన్నూరు ఎమ్మెల్యేగా వివేక్ ను గెలిపించిన దృష్ట్యా నియోజకవర్గంలోని అన్ని రంగాలలో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని సింగరేణి కార్మికులు,నిరుద్యోగులు,యువతి యువకులు,మేధావులు,విద్యావంతులు,వ్యాపారస్తులు,కాలేజ్ స్టూడెంట్స్,మహిళ లోకం,రాజకీయ నాయకులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,హిందూ,ముస్లిం, క్రైస్తవ సోదర-సోదరీలు తమదైన శైలిలో ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

**బచ్చన్నపేట/ డిసెంబర్ 6/ అక్షరం న్యూస్:** బచ్చన్నపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ లు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటరానితనం రూపుమాపడానికి కృషి చేశారని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్, చెరుకూరి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు దాచేపల్లి రాజయ్య, రామ్మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఎండి గౌస్, తమ్మడి మహేందర్, గోలి బుచ్చిరాజు, అవధూత శ్రీను, మినలాపురం సిద్ధులు, బొమ్మన రాజయ్య, గంధమల్ల జంపయ్య, అల్వాల నర్సింగరావు, గంధమల్ల కిష్టయ్య , రామకృష్ణ, కొయ్యడ శీను, రాజిరెడ్డి, గుంటుపల్లి హరి రాములు, అంజయ్య , జార్జి, ఉప్పలయ్య, రమేష్, కిషన్, సామెల్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హోంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలు

- హోంగార్డ్ ఆఫీసర్స్ సేవలు అమోఘనీయం...
- ఎస్పీ డా.వినీత్.జి...

**ముదిరాజ్ కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం/ డిసెంబర్ 6 / అక్షరంన్యూస్ :** కొత్తగూడెంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు హోంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘం అని అన్నారు. జిల్లాలో భారీ వరదల సమయంలో, వీవిఐపి పర్యటనలు, ఎన్నికల విధులతో పాటు సాధారణ డ్యూటీలను నిర్వర్తించడంలో హోంగార్డ్స్ ఆఫీసర్స్ పాత్ర చాలా కీలకమని అన్నారు. ఖాకీ యూనిఫామ్ వేసుకుని ప్రజలకు సేవలందించడం ఒక గొప్ప వరమని అన్నారు. పోలీస్ శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడూ విశేష గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఘనంగా ఏర్పాటు చేసిన ఈ హోంగార్డ్స్ రైజింగ్ డే వేడుకలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం విధులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కొంతమంది హోంగార్డ్ ఆఫీసర్స్ కు




బహుమతులను అందజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పనిచేసే సుమారుగా 300 మంది హోంగార్డ్స్ ఆఫీసర్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ బాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కిష్టయ్య, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సిఐలు కరుణాకర్, రమేష్, మురళి, ఆర్ఐలు హోంగార్డ్స్ ఇంచార్జి ఆర్ఐ నరసింహారావు,అడ్మిన్ ఆర్ఐ రవి, ఎంటిఓ సుధాకర్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఆర్ఐ ట్రైనింగ్స్ నాగేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బందితో పాటు హోంగార్డ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గొప్ప నాయకుడిని కోల్పోయాం..

- స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యేకడియం శ్రీహరి




**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/ ( అక్షరం న్యూస్) డిసెంబర్ 6:**

జనగామ జిల్లాలో బి.ఆర్.ఎస్ పార్టి గొప్ప నాయకుని కోల్పోవడం విషాదకరమని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు, బుధవారం బి ఆర్ ఎస్ కార్యాలయంలో జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, బి.అర్.ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి సంతాప సభ జరిగింది.ఈ సంతాప సభలో యం.ఎల్.ఎకడియం శ్రీహరి మాట్లాడుతూఉద్యమ నాయకుడు పాగాల సంపత్ రెడ్డి అకాల మరణం పార్టీకి, తమకు తీరని లోటును మిగిల్చిందన్నారు. పాగాల సంపత్ రెడ్డి పార్టీని క్రీయాశీలంగా నడిపించడంతో పాటు కార్యకర్తలకు అండగా నిలబడ్డారని గుర్తుచేశారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో నిబద్ధతతో పని చేశారని కొనియాడారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. పాగాల సంపత్ రెడ్డి కుటుంబానికి పార్టీ, పార్టీ నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి కృష్ణారెడ్డి , మున్సిపల్ చైర్మన్ పొకల జమున, ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు కార్యకర్తలు పాగాల సంపత్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా ఎన్నికలు నిర్వహించిన అధికారుల కృషి అభినందనీయం...

- జిల్లా కలెక్టర్ కె శశాంక



**మహబూబాబాద్,బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్,06:**

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించి విజయవంతం చేసిన అధికారుల కృషిని జిల్లా కలెక్టర్ శశాంక ప్రత్యేకంగా అభినందించారు. అక్టోబర్ 9వ తేదీ నుండి ఎన్నికల నగారా మ్రోగిన నాటి నుండి నవంబర్ 30వ తేదీ న పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ లను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించడంలో కృషి చేసిన రెవెన్యూ, పోలీస్, జిల్లా నోడల్ అధికారులు కు అప్పగించిన పనులను పారదర్శకంగా నిర్వహించడంలో ప్రతిభ చూపిన అధికారులకు కలెక్టర్ అభినందించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణం లో సజావుగా నిర్వహించేందుకు సమయస్ఫూర్తితో , అంకిత భావంతో నిర్వహించి విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన ప్రతి ఒక్కరు సమర్థులన్నారు.జిల్లాకు విచ్చేసిన ఎన్నికల అబ్జర్వర్ లకు నియమించిన అధికారులు తో పాటు విధులు కేటాయించిన ప్రతి ఒక్కరు తమ విధుల్లో భాగంగారాణించారన్నారు.ఇకముందు కూడా ఇలాగే పనిచేస్తూ జిల్లా పేరు నిలపాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, డి.ఆర్.డి.ఏ. పీడీ సన్యాసయ్య , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గుండు కొట్టించుకున్న రేవంత్ రెడ్డి వీరాభిమాని...



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయితే గుండు కొట్టించుకుంటానని ఓ వీరాభిమాని మొక్కును చెల్లించుకున్న ఘటన బుధవారం నాడు కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పందుల అజిత్ రేవంత్ రెడ్డి వీరాభిమాని. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ప్రతిపక్ష నేతగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని గుంజేడు ముసలమ్మకు మొక్కుకున్నానని తెలిపారు. ఈ తరుణంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ అత్యధిక సీట్లు సాధించి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పేరును అధిష్టానం ప్రకటించడంతో మొక్కును చెల్లించుకున్నాని ఈ సందర్భంగా ఆయన తెలిపారు...

## అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శం....

**- భారత కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలి...**
**- పానుగంటి విష్ణువర్ధన్...**



**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:**(బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శమని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ అన్నారు. బుధవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత కరెన్సీపై బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని కేంద్ర ప్రభుత్వం ముద్రించాలని కోరారు. అణగారిన వర్గాల అభివృద్ధి,కులవివక్షను నిర్మూలించడానికి భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ తన జీవితంలో అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆనాడు ఉన్న పరిస్థితుల్లో యువతలో వ్యక్తిగత క్రమశిక్షణను నేర్పిస్తూ,అగ్ర కులస్తుల దాడులను ఎదుర్కొంటూ సమానత్వ సాధనకై “సమతా సైనిక్ దళ్ “ను ఏర్పాటుచేసి యువతను చైతన్యం చేశాడన్నారు. భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు,అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించి ఆయన జయంతిని “ప్రపంచ విజ్ఞాన దినోత్సవం” గా ప్రకటించిందని ఇది భారత ప్రజలందరికీ గర్వకారణమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని నైతిక విలువలతో కూడిన జీవనాన్ని జీవించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి జెల్లంపల్లి సుధాకర్,గుండె యాకన్న,సోమారపు మదార్, మిట్టగడుపుల జలెందర్,తదితరులు పాల్గొన్నారు...

## 40 కుటుంబాలకు కోడి మాంసం పంపిణీ



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 6 (అక్షరంన్యూస్)?:** తల్లాడ మండల పరిధిలోని కొత్త మిట్టపల్లి గ్రామానికి చెందిన షేక్. మెరూన్ పాషా అనే దివ్యంగుడు తన పెన్షన్ నెలకు సంబంధించిన నాలుగు వేల రూపాయలను 40 కుటుంబాలకు అందజేశాడు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు పట్ల ఆ దివ్యంగుడు తన పింఛన్ 4000 రూపాయలను నలభై కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబానికి కేజీ మాంసాన్ని అందించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో పాటు జిల్లాలు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం పట్ల తన పింఛన్ ను పేదలకు అందించినట్లు తెలిపారు.

# ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు

**-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్...**



**భద్రాద్రి కొతగూడెంజిల్లా /కొత్తగూడెం/డిసెంబర్ 6/అక్షరంన్యూస్ :** సమసమాజ స్థాపకుడు,బహుజన వర్గాల ఆశజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బీ ఆర్.అంబేడ్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ గొప్ప ఆర్థిక వేత్త,న్యాయ కోవిదుడనీ, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగానికి ముందు మనువాద సమాజంలో స్వేచ్ఛగా మంచినీళ్ళు కూడా తాగే పరిస్థితి లేని, మనుషులుగా గుర్తింపు లేని వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు నడిపించడం కోసం, ఉన్నతమైన పదవులలో ఉంచడంకోసం తాను నిలువునా కొవ్వత్తిలా కరుగుతూ అణగారిన వర్గాలను అధికారంలో ఉంచడం కోసం ఓటు హక్కు సాధించి మన విలువ పెంచిన మహనీయుడి ఆశయాలను సాధించడం,ఆయన ఆలోచనా విధానాన్ని అందరికీ తెలియజేయడం ద్వారా సమాజంలో మార్పును తేవడం మన కర్తవ్యం అని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో లిజిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,జిల్లా సహాయ కార్యదర్శి చేనిగారపూ నిరంజన్ కుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో గో - గోవిందుని దర్శనం ....

**- ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్న గోశాల ప్రారంభోత్సవ వేడుకలు.....**
**- గోమాతలతో పాటు గోవర్ధనుడి దర్శనం.....**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 7/ అక్షరం న్యూస్ :** మన్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్న సంస్థ అంటే శ్రీనృసింహ సేవావాహిని సంస్థ నే,గత సంవత్సరం వరదల సమయంలో సామాన్య ప్రజానీకంతో పాటు వరదల కారణంగా ఆహారం దొరకని స్థితిలో గోమాతల గోస చూసి చెలించి గోమాతను సంరక్షించాలని తలచి సుందరమైన గోశాలను నిర్మాణం చేసి గో రక్షణ కొరకు కంకణం కట్టుకున్నది శ్రీ నృసింహసేవ వాహిని సంస్థ అలానే 750 సంవత్సరాల నుండి తరతరాలుగా ఆరాధింపబడుతూ వస్తున్న కల్పవృక్ష నరసింహసాల గ్రామాన్ని కూడా భక్తుల సందర్శనార్థం ఉంచడం జరిగినది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ గోవు ప్రాముఖ్యతను లోకానికి చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో మన భద్రాద్రి దివ్య క్షేత్రంలో గో గోవింద కల్ప వృక్ష నరసింహ సాలగ్రామ ఆశ్రమాన్ని నిర్మించి ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నామని నేడు ఎంతోమంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి విచ్చేసి స్వామివారిని గోమాతలను దర్శనం చేసుకున్నారని అలానే కోదాడకు చెందిన జొన్నలగడ్డ రమణ స్వామి నారసింహ వేషధారణతో భక్తులను అలరింపజేశారు. అంతే కాకుండా గోకులంలో చిన్నారులు నాట్యాలతో భక్తులను ఓలలాడించారు ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ట్రస్టీ శ్రీధర్ స్వామి వేద పండితులు శ్రీనివాస్ శర్మ నవీన్, పవన్ కుమార్ శర్మ. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి

**- 200 మంది పేదలకు బ్రెడ్డు పళ్ళు అందజేసిన.**
**- జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్..**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 6 /అక్షరం న్యూస్:** స్థానిక ఏఎంసీ కాలనీ నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజు నివాళులర్పించడం జరిగింది. చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం 200 మంది పేదలకు బ్రెడ్ మరియు ఫ్రూట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించారని. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడని. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని మాట్లాడరు. ఈ కార్యక్రమంలో మంజువాని,సత్యవతి, ప్రమీల, శిరీష, జయమ, వెంకటమ్మ, రాణి,చిన్నపిల్ల తదితరులు పాల్గొన్నారు.

# కుల వ్యవస్థను ఎదిరించిన సామాజిక సంస్కర్త

**- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్**

**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 6:** కుల వ్యవస్థను ఎదిరించిన సామాజిక సంస్కర్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు ప్రముఖులు, వివిధ కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘం నాయకులు, తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి సభాధ్యక్షునిగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు అధ్యక్షత వహించారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా పురపాలక సంఘ చైర్మన్ వైద్యుల పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, పురపాలక సంఘ కమిషనర్ ప్రసన్న రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్సీ నరేష్, డి ఎం హెచ్ ఓ అంబాల అంబరీష్, విద్యుత్ శాఖ డి ఈ విజయ్ కుమార్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జేఏసీ కన్వీనర్ డోలి సత్యనారాయణ, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తప్పెట్ల వీరన్న, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి



తదితరులు పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో కుల వ్యవస్థ నిర్మూలనకు తన విప్లవధకంగా రచనల ద్వారా గట్టి పునాదులు వేయడమే కాదు కుల వ్యవస్థని ఎదిరించిన మొదటి సామాజిక సంస్కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలో అట్టడుగునా మగ్గుతున్న నిరంతరం దోపిడికి గురి అవుతున్న వర్గాల ప్రజలను వారి అభివృద్ధికి రాజ్యాంగపరమైన రక్షణ హామీలు కల్పించడంలో అంబేద్కర్ పెద్ద పాత్ర రాజ్యాంగం ద్వారా వెనకబడిన వర్గాలకు ఆర్థికంగా రాజకీయపరమైన హక్కులు రూపొందించి అమలు చేసిన వారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన సమాన హక్కులు వివక్షత నుంచి రాజ్యాంగ పరిరక్షణ రాజ్యాంగంలో ఆర్టికల్ 15 ప్రకారము షెడ్యూల్ కులాలకు షెడ్యూలు తెగలకు వెనకబడిన వారికి విద్య అవకాశాలు కల్పించిన మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తరతరాలుగా తన జాతి ప్రజలు అనుభవిస్తున్న వివక్షత వివేక్ష కారణంగా అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించినారు. బౌద్ధమతంలో కుల వ్యత్యాసాలు పీడన లేకపోవడం సర్వసమానత్వం అంబేద్కర్ ని ఆకర్షించింది దేశపు సంపద ప్రజలందరికీ సమానంగా పంపిణీ చేయాలన్నది అంబేద్కర్ యొక్క ఆశయం అదేవిధంగా భారతదేశంలో అనగారిన కులాలు దోపిడికి గురవుతున్నారు. దాని అరికట్టాలంటే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లడమే నిజమైన నివ్వాలని కొనియాడారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

**- డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి..**

**మహబూబాబాద్/కేసముద్రం/డిసెంబర్ 6/అక్షరం న్యూస్:** అసమానతలు లేని సమాజం కోసం భారత రాజ్యాంగం ద్వారా మానవ హక్కులను కల్పించి, అణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన యోధుడు అంబేద్కర్ అని,అలాంటి రాజ్యాంగాన్ని పరిరక్షించడమే అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళులని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు,కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు సోమారపు మదర్,సీపీఐ పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ లు అన్నారు.బుధవారం నాడు కేసముద్రం పట్టణంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు వెల్పుగొండ ఏలియా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు,కేసముద్రం సింగిల్ విండో వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్,అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు సోమారపు మదర్,సీపీఐ పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ లు మాట్లాడుతూ...అంబేద్కర్ భారత దేశంలో మానవ హక్కులకై,అసమానతలు లేని సమాజం కోసం భారత రాజ్యాంగాన్ని అందించడం జరిగిందని,అదే విధంగా దళిత బహుజనుల అభివృద్ధి కోసం అంబేద్కర్ ఆలోచించి రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు.మహిళల అభివృద్ధి కోసం పాటుపడి ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ పుట్టకపోయింటే అణగారిన జీవితాలు అంధకారంలో మగ్గేవన్నారు.రాజ్యాంగంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన వ్యక్తి అని,ఆ ఓటు హక్కు ద్వారానే




దేశంలో ప్రజాస్వామ్యయుతంగా పాలకులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.అంబేద్కర్ కలలుగన్న నవ సమాజ సమానత్వం కోసం కృషి చేయాలని,ప్రతి ఒక్కరు అంబేద్కర్ పిలుపునిచ్చిన విధంగా బోధించు, సమీకరించు,పోరాడు అనే నినాదంతో పని చేయాలని అన్నారు.యువత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని,దేశ ప్రజలందరి అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడ్డారని అన్నారు.రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టమన్నారు.ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వకంగా రాజ్యాంగం నిర్మాణానికి సృష్టి కర్త,భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔనిత్యాన్ని,ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా,రాజకీయ నేతగా,సంఘ సంస్కర్త అని కొనియాడారు. అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు.అంబేద్కర్ అడుగు జాడలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడంతో పాటు భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడమే ఆయనకి మనమందించే ఘన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను,సీపీఎం పార్టీ మండల నాయకులు జల్లే జయరాజు,యాకన్న,అమీనాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ సుధాకర్, కేసముద్రం మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నేతాజీ,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి జన్ను చంటి,కాంగ్రెస్ పట్టణ నాయకురాలు ప్రభ,ప్రధాన కార్యదర్శి పందుల సారయ్య,ఉపాధ్యక్షులు మిట్టగడపుల మహేందర్,పానుగంటి సుధాకర్,మిట్టగడపుల బిక్షపతి, అంబేద్కర్ సంఘం మండల నాయకులు జల్లంపల్లి శ్రీకాంత్,గుండె యాకన్న,జల్లంపల్లి బిక్షపతి,జల్లంపల్లి చోటు,లింగాడపు సురేష్,జల్లంపల్లి సుధాకర్,జన్ను రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ఒక్కరికి కఠిన కారాగార శిక్ష




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/డిసెంబర్ 6/అక్షరం న్యూస్ :** గంజాయి అక్రమ రవాణా కేసులో ఒక్కరికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జ్ (స్పెషల్ జడ్జ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ ) బుధవారము ఎం. శ్యాం శ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. రామయ్య తమ సిబ్బందితో 10-07-2020 న భద్రాచల%శీ%, సబ్ జైలు వెనుక కరకట్ట వద్ద ఆగి ఉన్న కారుని తనకి చేస్తు%శీ%డగా రెనాల్ట్ నిషన్ డస్టర్ కారు నే%శీ%.ఏ పి. 09- సిఎన్-3345 ఒరిస్సా రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు హైదరాబాదులో అమ్ముకొని అధిక లాభాలకు అమ్ముదామని 219.200 కేజీలు (రెండు వందల పందొమ్మిది కేజీల రెండు వందల గ్రాములు )గంజాయి ప్యాకెట్లు విలువ రు.రు.32,88,000/- దొరుకగా వరంగల్ జిల్లా శివనగర్ కు చెందిన తోకల కుమారస్వామి నేరము ఒప్పు కున్నాడని, పంచనామా ద్వారా ఆట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. వినోద్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నాడు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. స్వామి, పి. నాగరాజు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. తోకల కుమారస్వామి పై నేర%శీ% రుజువు కాగా, 12 సంవత్సరముల కఠిన కారాగార శిక్ష, ఒక లక్ష రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. .అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు. లైజాన్ ఆఫీసర్ ఎం. హరి గోపాల్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ భద్రాచలం టౌన్ ఏఎస్ఐ గంజి శశిధర్ లు సహకరించారు.

## సాంఘిక సంక్షేమ పాఠశాల ను తనిఖీ చేసిన ఎంపిపి



**చొప్పదండి /కరీంనగర్ ,డిసెంబర్ 06 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రం సమీపంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ ఆకస్మిక తనిఖీ చేసినారు. అక్కడి పరిసరాలు, నీటి నిర్వహణ, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, మూత్రశాలలు, వంటగది, పారిశుద్ధ్యం మరియు మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి అక్కడి పరిసరాలు, పారిశుద్ధ్యం,పరిపాలనపై సంతృప్తి చెందినారు. మధ్యాహ్న భోజన తనిఖీకై వ్యక్తిగతంగా భోజనం చేసి సంతృప్తి చెందినారు. ఇట్టి సందర్భాన్ని ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుతం అకాల వర్షం కారణంగా వ్యాధులు అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు తగు సూచనలు జారీ చేసినారు. విద్యార్థినులు మంచి విద్యను అభ్యసించి, మంచి అలవాట్లను అలవర్చుకొని ఈ పాఠశాలకు , తల్లితండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఎంపీడీవో స్వరూప , పాఠశాల ప్రిన్సిపల్, స్వాతి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎస్. శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.